విషయము నెంబరు 18

తీ.క. నెం :397 /85 పాచ్ - 2.

విషయము :- సర్వే నెం : 6 మరియు 7/పార్టు వెంకటాపురం గ్రా :లో నేవల్ సివిల్ టెక్నికల్ అండ్ నాన్ టెక్నికల్ ఉద్యోగస్థుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి వారి లేఅవుటు ఆమోదము గురించి.

---

వెంకటాపురం గ్రామ పంచాయితీ కార్య నిర్వాహణాధికారి వారి కార్యాలయపు లేఖ తే : 23-5-85 దిన నేవల్ సివిల్ టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ ఉద్యోగస్థుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారు సర్వే నెం : 6 మరియు 7/పార్టు వెంకటాపురం విస్తీర్ణము ఎక : 7.76 సెంట్లు లో లేఅవుటు ఆమోదము కొరకు పంపించియున్నారు.

ఈ ప్లానులను క్షుణ్ణముగా పరిశీలించడమైనది. ప్రభుత్వము వారు, వారి ఉత్తర్వులు ఎమ్.ఎస్. నెం :398 ఎమ్. ఎ. తే : 3-3-87దీ లో సర్వే నెం: 6 మరియు 7 పార్టు వెంకటాపురం గ్రామమునకు భారీపరిశ్రమల స్థల వినియోగము నుండి నివాస స్థలవినియోగమునకు స్థలవినియోగ మార్పును చేసిరి. ఈ సొసైటీవారు అర్బన్ లేండు సీలింగ్ మినహాయింపును పొంది యున్నారు.

ఈ సొసైటీ వారు భూదుష్టాంత వారి లేఅవుటులో ఒక 30 అడుగుల రోడ్డును మిగిలినవాటిని 20 అడుగుల రోడ్లను తేటు దిద్దిరి. ఇంటి స్థలముల చుట్టూ ప్రహరీగోడలు కట్టివేసినందున రోడ్డున కిరువైపుల నున్న ఇంటిస్థలముల నుండి 2 అడుగుల చొప్పున తీసుకొని 20 అడుగుల రోడ్డును 24 అడుగుల వెడల్పు గల రోడ్లుగా చేయునట్లు ప్రపోజ్ చేయబడినది. వారి లేఅవుటులో ప్లాట్ల కొలతలు 40'× 60' మరియు 36'× 50'గా ప్రపోజ్ చేసిరి. గాని 24 అడుగుల రోడ్డును నిరూపించుటకుగాను ప్లాట్ల కొలతలను 40'× 48', 40'× 58' మరియు 36' ×48'గా మార్చ వలసియున్నది. ప్లాట్లు సొసైటీ సభ్యుల పేర్ల మీదుగా రిజిస్ట్రేషన్ కాబడినందున సొసైటీవారు సమర్పించిన లేఅవుటులోని ప్లాట్ల సంఖ్యను అదేవిధముగా ఉంచడమైనది.

ఈ రెగ్యులరైజేషన్ చేసిన లేఅవుటుయొక్క విశిష్టతలు ఈ క్రింద చెప్పబడిన విధముగా నున్నవి.

| | | | |
|---|---|---|---|
| లేఅవుటుయొక్క విస్తీర్ణము | — ఎక: | 7. 76 సెంట్లు | |
| ప్లాట్లకొరకు కేటాయించబడిన స్థలము | : ఎక: | 5.49 | 70. 74శాతము |
| రోడ్లకొరకు కేటాయించబడిన స్థలము | : ఎక: | 2.03 | 26. 16 శాతము |
| పార్కుల కొరకు కేటాయించబడిన స్థలము | : ఎక: | 0. 24 | 3.10 శాతము |
| | ఎక: | 7.76 | 100 శాతము |

ప్లాట్ల సంఖ్య —— 124

ప్లాట్లయొక్క కొలతలు — 40'x 48', 40'x 58', 36 x 48', 36' 58'

ఈ సొసైటీవారు ఖాళీస్థలము క్రింద ఎక : 0.77 సెంట్లు భూమిని రూలు ప్రకారము విడిచిపెట్టవలసి ఉన్నది. గాని వారు ఎక: 0. 24సెంట్లు భూమిని మాత్రమే విడిచిపెట్టిరి. గనుక ఈ సొసైటీవారు మిగతా ఎక: 0.53 సెంట్లు భూమికి మార్కెటు విలువ ప్రకారము వెంకటాపురం గ్రామ పంచాయితీ వారికి చెల్లించవలెను.

నగరాభివృద్ధి సంస్థ రూలు ప్రకారము ఈ సొసైటీవారు ఈ లేఅవుటులో రోడ్లు, కాలువలు, విద్యుత్ సరఫరా మరియు నీటి సదుపాయములను సమకూర్చ వలసియున్నది .

ఈ సొసైటీవారు వారి లేఅవుటులో పైన చెప్పబడిన సదుపాయములను సమకూర్చుటలో విఫలమైనచో నగరాభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ విభాగమువారు ఈ సదుపాయములకు అను ఖర్చును అంచనావేసి చెప్పిన మీదట ఈ డబ్బును సొసైటీవారు కట్టవలసియున్నది . ఈ లేఅవుటులో అనధికారముగా కట్టిన ఇండ్ల యజమానులు కాంపౌండింగ్ ఫీజు కట్టవలెను.

లేఅవుటు ఆమోదము కొఱకు ఉన్న షరతులకు లోబడి మరియు భూ అభిగ్రహణ నిర్ణయము దృష్టిలో ఉంచుకొని నేవల్ సివిల్ టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ ఉద్యోగస్థుల కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ వారి రెగ్యులరైజేషన్ లేఅవుటు వెంకటాపురం సర్వే నెం : 6 మరియు 7/పార్టులకు తయారుచేసిన ఈ సజెస్టివ్ లేఅవుటు ఆమోదము కొఱకు ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ అభివృద్ధి క్రమ బద్ధీకరణ మండలి ముందు ఉంచడమైనది.

18.

18. శ్రీ అల్లూరామ చంద్ర రావు, వై. రామచంద్ర రావు, శ్రీ యస్. వైడి రాజు, శ్రీ సుందరం పాత్రుడు మరియు ఏ. సన్యాసి రావు గార్లను పరిశీలించి నివేదికను తదుపరి సమావేశమునకు సమర్పించవలసినదిగా తీర్మానించడమైనది.

[signature]
అధ్యక్షులు.